

అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

08 పేజీలు | బుధవారం 08 నవంబర్ 2023 | www.navatelangana.com

ప్రజాసమస్యలు పరిష్కరించేవారినే ఎన్నుకోవాలి

- మతోన్మాద భావాజాలన్ని ఓడించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

3లో...



కరెంట్ సరఫరాలో సమస్యలు

- పరిష్కరించాలని రైతుల ధర్నా
- పోలీసుల హామీతో విరమణ

8లో...



ఉత్కంఠకు తెర

బాన్సువాడ నుంచి ఏనుగు, జుక్కల్ టికెట్ లక్ష్మీకాంత్‌రావుకే

- తుది జాబితా విడుదల చేసిన కాంగ్రెస్ అధిష్టానం
- మద్నూర్‌లో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



ఏనుగు రవీందర్‌రెడ్డి



లక్ష్మికాంతారావు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తుది జాబితాను ఆ పార్టీ అధిష్టానం సోమవారం రాత్రి విడుదల చేసింది. ముందునుంచి ప్రచారంలో ఉన్నట్టే కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి బరిలో నిలవనున్నారు. నిజామాబాద్ అర్బన్ నుంచి షబ్బీర్ అలీ పోటీ పడుతున్నారు. అయితే జుక్కల్ నుంచి ఈసారి టికెట్ మాజీ ఎమ్మెల్యే గంగారం కాకుండా లక్ష్మీకాంతరావుకే ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం మొగ్గుచూపింది. బాన్సువాడలో అనేక పరిణామాల అనంతరం పార్టీ టికెట్‌ను ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఏనుగు రవీందర్ రెడ్డికి ఖరారు చేసింది. కాగా సోమవారం బాన్సువాడ నుంచి బరిలో దిగేందుకు కాసుల బాలరాజ్ కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ వేయడం గమనార్హం. తుది జాబితా విడుదల చేయడం పూర్తి కావడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాలకు అభ్యర్థులు ఎట్టకేలకు ఖరారు అయ్యారు. నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్/విలేకరులు

2లో...

బాన్సువాడ కాంగ్రెస్‌లో అసమ్మతి సెగ

2లో...

- టికెట్ రాకపోవడంతో కన్నీరుపెట్టిన కాసుల బాలరాజ్
- బాన్సువాడలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని వెల్లడి

ఊరూరా నీరాజనం

- పలు గ్రామాల్లో స్పీకర్ పోచారం ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న స్పీకర్

నవతెలంగాణ-కోటగిరి

బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మండలంలోని గన్నారం, లింగాపూర్, బస్సాపూర్, కొత్తపల్లి తదితర గ్రామాలలో మంగళవారం ఊరూరా ప్రచారం నిర్వహించారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి గ్రామాల్లో ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు గ్రామస్తులకు వివరిస్తూ ముందుకు సాగారు. అఖండ మెజార్టీతో గెలిపిస్తామని గ్రామస్తులు హామీ ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి అడుగుజాడలలో నడుస్తామని గ్రామస్తుల పేర్కొన్నారు. ప్రచారంలో డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మండల స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీలోకి జమున రాథోడ్..?



నవతెలంగాణ-రామారెడ్డి

తెలంగాణ శాసనసభ ఎన్నికల నుంచి వైయస్సార్ టీపీ తప్పుకుని, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడంతో ఎల్లారెడ్డి నియోజకవర్గ వైయస్సార్‌టీపీ ఇంచార్జ్ జమున రాథోడ్ బీఎస్పీ పార్టీలోకి వెళ్ళనున్నట్లు సమాచారం. ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బీఎస్పీలో చేరి పోటీ చేస్తే, బడుగు బలహీన వర్గాల ఓట్లు చీలే అవకాశం ఉన్నందున, ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారనుంది. దాదాపు గత పది సంవత్సరాల కాంగ్రెస్, వైయస్సార్ పార్టీలలో పనిచేసిన అనుభవం, కార్యకర్తలతో రాజకీయ సంబంధాలు, భర్త వెంకట్ వైద్యులుగా సేవలందించడం వంటి కార్యక్రమాలతోపాటు షెడ్యూల్ తెగలకు చెందిన వారు కావడంతో, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో షెడ్యూల్ తెగలకు చెందిన ఓటు బ్యాంకు అధికంగా ఉండటం వారికి కలిసొచ్చే అవకాశం ఉంది.

దొరల పాలన కావాలా..? ప్రజల పాలన కావాలా..?

- నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ
- నిజామాబాద్ నగరంలో బైక్ ర్యాలీ

5లో...



ఉమ్మడి జిల్లాలో 21 నామినేషన్లు

నవతెలంగాణ-కామారెడ్డి/నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో మంగళవారం 21 నామినేషన్లు వచ్చాయి. నామినేషన్ల స్వీకరణ నాల్గవ రోజైన మంగళవారం కామారెడ్డి జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో 8 నామినేష్లలు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎం.పెద్ద మహేష్ అలియాస్ మోడె గామ మహేష్, జుక్కల్ నియోజక వర్గం నుంచి నవరంగ్, కాంగ్రెస్ పార్టీ నుంచి వాగ్మారే గంగాధర్ ఒక సెట్ చొప్పున నామినేషన్ వేశారని ఆయన తెలిపారు. కాగా కామారెడ్డి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా ఆకుల హరీష్, చిదుర సాగర్ రెడ్డి, రవినాయక్ భూక్య, రాజగిరి సంతోష్‌రెడ్డి, సపావత్ సుమన్, మొహమ్మద్ తాహెర్‌బిన్ అహ్మద్‌లు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. కాగా నిజామాబాద్ జిల్లాలో 13 నామినేషన్లు వచ్చినట్టు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

మదన్ మోహన్‌కు సన్మానం



నవతెలంగాణ-గాంధారి

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మోహన్ నాయక్ ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌ను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో సంగయ్య, అనిల్ నాయక్, రాజు, శివ గౌడ్, మిథ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని బంజేపల్లి గ్రామంలోని బంజారా నాయక్ యూత్ యువకులు కామారెడ్డిలో కాంగ్రెస్ మాజీ మంత్రి షబ్బీర్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ కండువాలు కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వలన కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సంజీవ్‌కుమార్, రాములు, సాయి అజ్మీర మహేష్, కళ్యాణ్, నాజం విష్ణు, సర్పంచ్ సుజాత, నౌసిలాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ నాయక్ మాన్సింగ్ అనిల్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని పేపర్‌మిల్ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షకీల్ అమీర్ సతీమణి ఐయేషా ఫాతిమా ఆధ్వర్యంలో 20 మంది యువత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హాలియా ఫారుక్ పటేల్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు వికార్ పాషా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రఫిక్, నీల సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్, సాటాపూర్ ఎంపీటీసీ ఎస్.కె అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని యాచారం గ్రామంలో లక్ష్మీనాయక్ తండాకు చెందిన పలువురు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, గిరిజన నాయకుడు శీనునాయక్, రమేష్, సురేందర్ నాయక్, శంకర్ నాయక్, మోహన్‌సింగ్, వసంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే.. అభివృద్ధి చేస్తా..

నవతెలంగాణ-మద్నూర్

అసెంబ్లీ ఎన్నికల్లో జుక్కల్ ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపిస్తే వెనుకబడ్డ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాగ్మారే గంగాధర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని నామినేషన్ కార్యాలయంలో తమ నామినేషన్ వేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో పార్టీలు ఎంతోమంది అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా పదవులు చేపట్టిన ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.

పార్టీని వీడలేదు

నవతెలంగాణ-రెంజల్

కొంతమంది కావాలని తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రచారం చేస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీని వీడిపోయే ప్రసక్తే లేదని దండిగుట్ట ఏడవ వార్డు సభ్యురాలు కేతావత్ అనూష బాయి స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ ముల్లపూడి శ్రీదేవి కృష్ణ రావులు వార్డు సభ్యురాలతో పాటు, వడ్డెర సంఘం యువ నాయకులు బోదాస్ శంకర్, ఎర్ర మంజుల శ్రీనుకు పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రవి, గోపి, లక్ష్మణ్, గంగ స్వామి, సాయిరాం, రమేష్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

నీలాలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా, తాడ్‌బిలోలి, బోర్గం గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సాయి రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠకు తెర..

-మొదటిపేజీ తరువాయి

జుక్కల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావు..

మద్నూర్ : కామారెడ్డి జిల్లాలోని ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన జుక్కల్ అసెంబ్లీకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావు పేరును హైకమాండ్ సోమవారం రాత్రి ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ తరపున జుక్కల్ నుంచి పోటీ చేసేందుకు తోట లక్ష్మీ కాంతారావు ఇంచుమించు సంవత్సర కాలంగా జుక్కల్ నియోజకవర్గంలో పర్యటిస్తూ కొన్ని అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయం అందించారు. అందరిలో లక్ష్మీకాంతారావు కొద్ది కాలంలోనే గుర్తింపు పొందడం విశేషం. టికెట్ కోసం పట్టు వీడని విక్రమార్కునిగా నిలిచారు. జుక్కల్ నియోజకవర్గంలో సౌదాగర్ గంగారం అంటేనే కాంగ్రెస్ పార్టీ అంటారు. జుక్కల్ అసెంబ్లీ 1978 ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంగా ఏర్పడిన నాటినుంచి నేటి వరకు సౌదాగర్ గంగారం కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ ఇప్పటివరకు జరిగిన పది సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తూనే వస్తున్నారు. తొమ్మిది సార్లు టికెట్ సాధించుకోగా వాటిలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఐదు సార్లు ఓడిపోయారు. ఒకసారి టిక్కెట్టు ఇవ్వనందుకు కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయడంతో అప్పట్లో ఇక్కడ పోటీ చేసిన టీడీపీ అభ్యర్థి అరుణాతార ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డి.రాజేశ్వర్ ఓడిపోయారు. ఈసారి జరిగే ఎన్నికల్లో సౌధగర్ గంగారం టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేసినప్పటికీ హైకమాండ్ తోటా లక్ష్మి కాంత్ పేరును ప్రకటించింది. ఈసారి కూడా సౌధాగర్ గంగారం కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉంటారా లేదా రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తారా అన్నది వేచి చూడాలి.

మద్నూర్‌లో సంబరాలు..

కాంగ్రెస్ పార్టీ జుక్కల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావుకు టికెట్ ఖరారు చేయడం సంతోషంగా ఉందని యువసేన నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో యువసేన నాయకులు ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు చేపట్టారు. కార్యక్రమంలో లక్ష్మీ కాంతారావు యువసేన మారుతి కార్రెవర్, కొలావార్ పండరి, రాజు బుడగ, జంగం సందీప్, లాజంగ్ల వార్ రాజు, సౌండ్కేవార్ నలమెల్వార్, విఠల్, సాయి, గోవింద్‌వార్ తదితరులు పాల్గొన్నారు.

ఎందరో ఆశావాహులు..

బిచ్కుంద : జుక్కల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటన ఎట్టకేలకు జాతీయ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం, గడుగు గంగాధర్, తోట లక్ష్మీకాంతారావు, మరికొందరు జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ ఆశించినవారిలో ఉండగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జుక్కల్ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి తోట లక్ష్మీకాంతారావుకు అవకాశం ఇచ్చింది. నారాయణఖేడ్ మండలం కడ్పల్ గ్రామానికి చెందిన తోట లక్ష్మీకాంతారావు బీఏ (ఎల్ఎల్‌బీ) చేశారు. గత ఏడాది జుక్కల్ నియోజకవర్గం ద్వారా కొనసాగిన రాహుల్ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ వెంట నడిచి చురుకుగా పాల్గొని కాంగ్రెస్ అధిష్టానం దృష్టిలో పడ్డారు. అప్పటి నుండి జుక్కల్ నియోజకవర్గంలో ప్రజలకు చేరువై సమస్యల్ని తెలుసుకొంటూ పలు సేవాకార్యక్రమాలు చేస్తూ జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు చేరువయ్యారు.

కార్యకర్తల అభిప్రాయం మేరకే కార్యచరణ : మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం

జుక్కల్ : జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకుని తదుపరి కార్యచరణ ప్రకటిస్తానని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్.గంగారాం అన్నారు. తన స్వగ్రామం పెద్దకొడప్‌గల్ గ్రామంలో 8న నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణుల సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఎక్కడి నుంచో ఇక్కడికి వచ్చి ప్రజలకు మభ్యపెట్టినా.. ప్రజలు స్వీకరించరని పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని విమర్శించారు.

బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థిగా ఏనుగు ఖరారు..

నసురుల్లాబాద్ : బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఏనుగు రవీందర్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ముందు నుంచి మొగ్గు చూపడం, పేరు ఖరారు చేయడంతో బాన్సువాడ నియోజకవర్గంలో బీర్కూర్, బాన్సువాడ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డికి బాన్సువాడ నియోజకవర్గం టికెట్ ఖరారు చేయడంతో స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేయగా మరికొందరు నిరసన వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఏనుగు రవీందర్‌రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గం నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పని చేసాడు. 05 ఏప్రిల్ 1965 ఎర్రపహాడ్‌లో జన్మించిన ఆయన ఆరోగ్యశాఖలో పనిచేశారు. అనంతరం రాజకీయంపై ఆసక్తి చూపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలో పనిచేసారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బాన్సువాడ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు..

వర్ని : చందూర్, వర్ని మండలాల్లో, అలాగే ఘన్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డికి టికెట్ ప్రకటించటంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు కొర్ర గోపి, కార్యదర్శి పిట్ల శంకర్, సంజీవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ కాంగ్రెస్‌లో అసమ్మతి సెగ

- **టికెట్ రాకపోవడంతో కన్నీరుపెట్టిన కాసుల బాలరాజ్**
- **బాన్సువాడలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని వెల్లడి**

నవతెలంగాణ-నసురుల్లాబాద్



మాట్లాడుతున్న కాసుల బాలరాజ్

బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్‌లో అసమ్మతి మొదలైంది. బాన్సువాడ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఏనుగు రవీందర్‌రెడ్డికి ఆ పార్టీ హైకమాండ్ టికెట్ కేటాయించడంతో మరో నేత కాసుల బాలరాజ్ కన్నీరు మున్నీరయ్యారు. కాసుల బాలరాజుకు టికెట్ రాకపోవడంతో వివిధ మండలాల నుంచి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కాసుల బాలరాజుకు సంఘీభావం వ్యక్తం చేశారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలో బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత కాసుల బాలరాజు మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి సేవలందిస్తున్న తనకు గెలుపు సమయంలో స్థానికులకు ఇవ్వకుండా ఇతర స్థానికేతులకు అధిష్టానం టికెట్ కేటాయించడంపై బుధవారం నుంచి బాన్సువాడ పట్టణంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని కార్యకర్తల ముందు ప్రకటించారు. గతంలో 2004లో బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఇలాగే టికెట్ ఇచ్చి గెలిచిన అన్ని రోజులు ఇక్కడ ఉండి, ఓటమి కాగానే ఇక్కడి కార్యకర్తలను వదిలేసి వెళ్లిపోయారని, ఇక్కడి కార్యకర్తల పరిస్థితి ఏమిటి? స్థానికేతరులకు టికెట్ ఇస్తే ఇలానే పరిస్థితి ఏర్పడుతుందని స్థానిక కార్యకర్తల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ పార్టీ టికెట్‌పై ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని పార్టీ టికెట్ తనకే వస్తుందని చెప్పడంతో గట్టి నమ్మకంతో ముందుకు వెళ్లానన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేపట్టానని వివరించారు.

బీఎస్పీ అభ్యర్థి సురేష్ గౌడ్ విజయానికి కృషి చేయాలి

- **బీఎస్పీ కార్యకర్తల ఇంటింటా ప్రచారం**

నవతెలంగాణ-కామారెడ్డి

గౌడ కులస్తుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉడత వార్ సురేష్ గౌడ్ గెలుపు కోసం ప్రతి గౌడ బిడ్డ కృషి చేయాలని జై గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగోల్ల మురళి గౌడ్ పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గ బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి, శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో జై గౌడ సంఘం నాయకులు సాయిరాం గౌడ్, మొగుళ్ళ రామా గౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, దేమ రవి గౌడ్, బాబా గౌడ్, రాజేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మహేష్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా మంగళవారం మూడేగమ మహేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మూడేగమ మహేష్ మాట్లాడుతూ ముదిరాజ్‌లకు ఏ పార్టీ టికెట్ ఇవ్వలేదని అందుకే ముదిరాజ్‌ల తరుపున నిలబడుతున్నానని ఎస్‌సి, ఎస్‌టిలందరూ బలహీన వర్గాలు తనకు మద్దతు తెలపాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జైతాపూర్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కరటూరి సత్యనారాయణ మంగళవారం కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ఆ పార్టీ బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన చేరికతో మాజీ మంత్రి కాంగ్రెస్ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడారు గతంలో తమ పార్టీ చేసిన అభివృద్ధి పనులకు నాయకులు కార్యకర్తలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, ఎంపిటిసి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని పలు గడ్డ ముదిరాజ్ సంఘం సభ్యులు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు యువకులు పెద్ద ఎత్తున సుమారు 150 మంది ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో మంగళవారం నాడు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమలగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు, సిడిసి చైర్మన్ ఐరన్ నర్సయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కుంచాల శేఖర్, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, శంకర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ పెన్షన్ విధానం కావాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లందరికీ జాతీయ పెన్షన్ విధానాన్ని రూపొందించాలని, కనీస పెన్షన్ రూ.12వేలు ఉండాలని తమిళనాడు రాష్ట్రం చెన్నైలో జరిగిన అఖిల భారత పెన్షనర్ల జాతీయ మహాసభ డిమాండ్ చేసింది. జాతీయ అధ్యక్షుడు అశోక్ తులే అధ్యక్షతన మంగళవారం చెన్నైలో జరిగిన జాతీయ ప్రథమ మహాసభలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ కుమార్ మాట్లాడుతూ.. పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇస్తున్న భిక్ష కాదని, ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించిన హక్కు అని అన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

దురదృష్టవశాత్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యల మూలంగా పెన్షన్ ప్రమాదంలో పడిందని, పెన్షన్ ఖర్చులు తగ్గించుకోవాలని చూస్తున్నాయని ఆయన అన్నారు. కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎలాంటి కంట్రిబ్యూషన్ లేకుండా జాతీయ స్థాయిలోనే హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు లింగాల అరుణ, జనార్దన్ రెడ్డి. నరహరి, క్యాథరిన్, నాగేశ్వరరావు, కే రామ్మోహన్‌రావు, రమేష్, స్వరాజ్ కుమార్, కృష్ణారావు తదితరులు తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమేష్‌బాబు

ప్రజా సమస్యలను పరిష్కరించే వారిని ఎన్నుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-నవీపేట్

ఎన్నికల్లో ప్రజా సమస్యలను పరిష్కరించే వారిని ఆదరించి ఎన్నుకోవాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. మంగళవారం నవీపేట్ కేంద్రంలో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. నిరుద్యోగులు అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి కల్పించే వారిని ఇంకా కార్మికుల సమస్యలను పరిష్కరించే వారిని, పంటలకు గిట్టుబాటు ధర అమలు చేసే వారిని గెలిపించడానికి సహకరించాలని అన్నారు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే మతోన్మాద భావజాలాన్ని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. పది సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని నిజంగా నిత్యావసర సరుకుల ధరలను పెరగటంతో పాటు, ప్రజా సమస్యలను విస్మరించాయని, ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు గణేష్, సందీప్, పవన్, కార్తీక్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డిచ్ పల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సంస్థ డైరెక్టర్ ఎస్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్ 30రోజులు 14 నవంబర్ నుండి, సీ సీ టీవి రిపేరింగ్ 13 రోజులు 15 నవంబర్ నుండి, సెల్ ఫోన్ రిపేర్ 30 రోజులు, కంప్యూటర్ అకౌంటింగ్ 30 రోజులు ఉచిత శిక్షణ తో పాటుగా ఉచిత భోజన సదుపాయం, హాస్టల్ వసతి కల్పిస్తారని వివరించారు. శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం అందిస్తారని పేర్కొన్నారు. శిక్షణకు 19 నుండి 40 ఏళ్ల వయస్సు కలిగి ఉండి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత యువకులు అర్హులని, ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సంస్థ డైరెక్టర్ ఎస్. శ్రీనివాస్ తెలిపారు. శిక్షణకు వచ్చే వారు తమ వెంట ఆధార్ కార్డ్ జిరాక్స్, రేషన్ కార్డ్, 10 వ తరగతి ధ్రువీకరణ పత్రం, ఐదు ఫోటోలు తెచ్చుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సమాచారం కోసం ఎస్‌బిఐ శిక్షణా కేంద్రం ఘన్పూర్ రోడ్ డిచ్‌పల్లిలో సంప్రదించాలని తెలిపారు. వివరాలకు 08461 295428 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రశంసలు అందుకున్న భారతి నృత్యానికేతన్ విద్యార్థినులు

నవతెలంగాణ-ఆర్మూర్



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు నిర్వహించిన 2022-23 సంత్సరానికి సంబంధించిన కూచిపూడిలో పట్టణా నికి చెందిన భారతీయ నృత్యానికేతన్ విద్యార్థి నిలు సర్టిఫికెట్లు సాధించినట్లు నాట్య గురువు సరోజ సుధీర్ మంగళవారం తెలిపారు. యోగ్యత, సనీక ప్రతిభ కనపరిచినట్లు చెప్పారు.

భార్యపై కత్తితో భర్త దాడి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బీబీపూర్ తండకు చెందిన బానోత్ సరోజపై సోమవారం రాత్రి ఆమె భర్త బానోత్ రాజు కత్తితో దాడి చేసి చంపడానికి ప్రయత్నించినట్టు ఎస్సై మహేష్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. బదావత్ బగ్గీబు, గణపతి దంపతుల కూతురు సరోజను ఇందల్ వాయి మండలంలోని గండితండాకు చెందిన రాజు కు ఇచ్చి వివాహం చేశారు. భార్యాభర్తల మధ్య గొడవ జరిగి గత ఆరు నెలలుగా సరోజ పుట్టింట్లో ఉంటోంది. భర్త రాజు రాత్రి పూట బీబీపూర్ తండా వచ్చి కత్తితో ఆమెపై దాడి చేసి హత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే సరోజను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం బగ్గీబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రస్తుతం సరోజ పరిస్తితి బాగానే ఉందన్నారు.

యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేసిన పార్టీలను ఓడించండి

విద్యార్థి మ్యానిఫెస్టో విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేసినటువంటి బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థుల కు పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ యూనివర్సిటీలో ఆర్ట్స్ అండ్ సెన్స్ కళాశాల ముందు పిడిఎస్‌యూ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి మ్యానిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1200 యంది విద్యార్థుల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణలో ఉద్యోగాలు నోటిఫికేషన్స్ రాక వందల మంది నిరుద్యోగులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారని అన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల కేసీఆర్ పాలనలో ప్రైవేట్ యూనివర్సిటీలను తీసుకువచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారని తెలిపారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయలేదని, నూతన విద్య విదానం రాష్ట్రంలో అమలు చేయవద్దని అన్నారు. రాష్ట్రంలో శ్రీ చేతన్య, నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలని, విద్యార్థి మేనిఫెస్టో ను రాబోయే ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కమిటీ ఉపాధ్యక్షుడు శివ సాయి, యూనివర్సిటీ నాయకులు అక్షయ్, ఆకాష్, దేవిక, లహారి, ప్రణయ, అనూష, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత కారు తనిఖీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాహనాన్ని ఎన్నికల కమిషన్ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు కవిత సహకరించారు.

అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో మూడు రోజులుగా సయ్యద్ ఖైసర్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహ్మద్ ఇలియాస్ బాబర్ మెమోరియల్ జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల ధర్మారం(బి) విద్యార్థులు పాల్గొని ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచారని ధర్మారం బి గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సంగీత మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు క్యాష్ అవార్డ్సులను సయ్యద్ కైసర్ అందించారు. వైస్ ప్రిన్సిపాల్ కిషన్, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ నీరాజరెడ్డి, పీఈటీ జ్యోత్స్న, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులను అభినందించారు. గెలుపొందిన విద్యార్థులు ఎం సూజత ఇండివిజల్ ఓవరాల్ చాంపియన్‌గా ఎ.అంకిత, ఎన్. రశ్మిత, ఎల్ లిఖిత, కీర్తన, ఇందూ, మానస, ప్రణీత, బృంద ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE
Prl. DISTRICT JUDGE AT
KAMAREDDY
G.W.O.P No. 02 of 2023

Between:
Smt.Anurasi @ Anurashi Bhagyamma ...Petitioner
And
1. The Branch Manager, State Bank of India, Rajampet.
To whom so ever it may concern, Respondents

To,
To whomsoever it may concern

Whereas the petitioner has filed a petition for appointment as legal guardian of the minor by name Kum.Anurasi @ Anurashi Mounika D/o Late Anurashi Jhony @ Jony and also permitted to open a Bank Account on behalf of the minor to receive the benefits from the respondent No.1 herein. The petitioner is maternal grandmother of minor.

Take notice that the above OP posted on **24-11-2023 at 10.30 AM** who ever may have objection, they may appear on the said date before this Hon'ble Court in person or through Advocate, failing which the matter will be heard and decided in exparte.

//By order of the Court//
MOHD. ABDUL SALEEM
ADVOCATE
KAMAREDDY
Cell No.9440914235

BEFORE THE HONORABLE
DEPUTY REGISTRAR OF CHITS
AT NIZAMABAD
I.A. No. 265/2023
IN
Dispute No. 30/2023

Between:
Vijayasridipthi Chits Private Limited,Bodhan,
Dist: Nizamabad. Represented by its: Director Smt. G. Vijaya. **... Disputant**
VERSUS
Vasara Santosh Kumar and Others **... Opponents**

To
Opp.No.2 Sri.Neela Sreenivas, S/o. Saibaba, R/o. H. No. 1-1-1379/1, Rakasipet, Bodhan, Dist.: Nizamabad, Telangana State, PIN-503185.
Mobile No. 9492563704, 955030750.
Opp.No.3 Sri. Vasara Anil Kumar, S/o. Gangadhar, R/o. H. No. 2-6-226, Pan Gally, Bodhan, Dist.: Nizamabad, Telangana State, PIN-503185.
Mobile No. 9440294165.

The Disputant has filed the dispute for recovery of amount and summon/notice sent on your address are unserved. Whereasthe dispute is posted for your appearance on 22-11-2023 at 11:30 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits, Nizamabad on thesaid date failure of which the dispute will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS//
Sd/- Deputy Registrar of Chits
Nizamabad

IN THE COURT OF THE HON'BLE
JUNIOR CIVIL JUDGE AT
NIZAMABAD
O.S.NO: 511 OF 2021.

Between
Telangana Housing Board, Represented By Its Executive Engineer Vinayak Nagar, ..Plaintiff..
And
K. Gangadher Goud & 4 others ..Defendants

TO
D5. A. Jagadishwar Reddy S/o Parameshwar Reddy, Aged Major, Occ: Business, R/o H. No. 145 MIG-II, Hosing Bord colony, Vinayak Nagr, Nizamabad.

Whereas in the above suit filed by the plaintiff herein against above Defendants for suit for Declaration of Title and recovery of Possession and Declare that the Registered Sale deed No 12468 of 2013 Dated 29-11-2015, Document No 10970 of 2014 Dated 3-12-2014, Document No 874 of 2015 Dated 27-01-2015, and Document No 8118 of 2018 Dated 05-06-2018 obtained by fraud cheating and also damages Rs 8000/- per month. Several times summons have been sent to you by post and also through Court but the same were returned un served.

TAKE NOTICE THAT the above case stands posted on 29-11-2023 for your appearance. If you fail to appear before the Court of Hon'ble Junior Civil Judge, Nizamabad on the said date of hearing at 10.30 A.M., the matter will be heard and decided in your absence setting you exparte.

//BY ORDER OF THE COURT//
Date: 07-11-2023.
Nizamabad.

Sd/-
R.S. L. Goud.
ADVOCATE, NIZAMABAD

IN THE COURT OF THE
HON'BELE SENIOR CIVIL JUDGE
AT ARMOOR
S.O.P. NO 05 OF 2023

BETWEEN:
Ure Laxmi w/o. late Ure Rajeshwar, aged 37 years, Occu: Housewife, R/o.H.No. 13-10/6, Velpur village and mandal, Dsit. Nizamabad .. Petitioner
AND
1) The Manager, Union Bank, Anksapur Branch of Velpur Mandal, Dist. Nizamabad.
2)The Asst. Provident Fund Commissioner, Sub-Regional PF Office, Nyalkal Road, Nizamabad.
3) Smt. Medhari Indur Laxmi w/o. late Narsaiahm aged 48 years, Occu: Household, R/o.H.No. 3-17-50, Rajaram Nagr, Armoor town and Mandal, Dist. Nizamabad.
4) To Whom soever it may concern .. Respondents

Whereas the above named petitioner made an application before the Hon'ble Court for issue of Succession Certificate U/s. 372 of Indian Succession Act, declaring the petitioner as legal heir and successor of late Ure Ashamma and Ure Chinna Gangaram who died by directing the respondents No.1 and 2 to release the balance amounts lying in respondents 1 amd 2 office/bank in the deceased account holders namely Ure Ashamma and Ure Chinna Gangaram in favour of the petitioner.

If any person/persons has/have got any objection, they may appear before the Hon'ble Senior Civil Judge Court at Armoor on 10-11-2023 at 10-30 AM with documentary evidences, otherwise the cause will be determined in their absence according to law.

//BY ORDER OF THE COURT//
Date: 7-11-2023

K. PRAVVEEN
ADVOCATE, ARMOOR
NIZAMABAD
Cell: 9948658268

బీఆర్‌ఎస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఖిల్లా డిచ్ పల్లి గ్రామానికి చెందిన వృద్ధుల సంఘం, లాల్ బహదూర్ యువజన సంఘం, జైమాత యువజన సంఘం, ముదిరాజ్ సంఘం సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బిఅర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు. వృద్ధుల సంఘం సభ్యులు 30 మంది, లాల్ బహదూర్ యువజన సంఘం సభ్యులు 60 మంది, జైమాత యువజన సంఘం 30 మంది, ముదిరాజ్ సంఘంకు చెందిన 150 మంది చేరారు. డిచ్పల్లికి చెందిన వివిధ కులసంఘాల పెద్దలు, యువజన సంఘాల యువకులు సుమారు 300 మందికి పైగా పార్టీలో చేరారు. బాజిరెడ్డి గోవర్ధన్ వారి మెడలో పార్టీ కండువా వేసి వారిని సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రూరల్ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గడ్డం రాదకిష్టారెడ్డి, ఉప సర్పంచ్ ఆసది రవీరర్, విండో చైర్మన్ గజవాడ జైపాల్, ఖిల్లా రామాలయం చైర్మన్ మహేందర్రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి లొక్కిడి గిరి, నాయకులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో135 పోలింగ్ బూత్‌లో గ్రామ సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి సహకారంతో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల కరపత్రాలను అందజేస్తూ కారు గుర్తుకు ఓటేసి మంత్రి ప్రశాంత్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బాశెట్టి గంగాధర్, బందెల రాజు, తోట అప్పయ్య, నర్సయ్య, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు కర్ణాటకలో లేవు

- ఉన్నాయని నిరూపిస్తే అంబేద్కర్ సాక్షిగా ముక్కు నేలకు రాస్తా
- కావాలంటే కర్ణాటక వెళ్లి చూసి రండి
- విపక్షాల కార్యకర్తలను కోరిన మంత్రి ప్రశాంత్ రెడ్డి
- ఎన్నికల ప్రచార సభల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డి


ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి వేముల

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఎందుకు లేవో విపక్ష పార్టీల కార్యకర్తలు ఆలోచించాని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, బాల్కొండ బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విపక్ష పార్టీల కార్యకర్తలు కర్ణాటక వెళ్లి చూసి వస్తే తెలంగాణ పథకాలు అక్కడ లేవని స్పష్టమవుతుందన్నారు. నేను చెప్పేది అబద్ధమైతే అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ముక్కు నేలకు రాస్తానన్నారు. తెలంగాణ పథకాలు అక్కడ లేవని అర్థం చేసుకుంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆర్అండ్‌బీ శాఖ మంత్రిగా తను చేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలిచిపోయి తరతరాలకు ఉపయోగపడతాయన్నారు. తన సొంత వేల్పూర్ మండలంలోని కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాలతో తమ కుటుంబానికి అవినాభావ సంబంధం ఎప్పటి నుంచో కొనసాగుతుందన్నారు. తన తండ్రి వేముల సురేందర్ రెడ్డి ఈ మూడు గ్రామల్లో ప్రతీ ఇంటి వారిని పేరు పెట్టి పిలిచేంత ఆత్మీయ సంబంధాలు ఉండేవని గుర్తు చేసుకున్నారు. ఈ మూడు గ్రామాలకు సాగునీటిని అందించే నవాబు ఎత్తిపోతల కాలువను కోట్లాది రూపాయలతో సిమెంట్ లైనింగ్‌తో బాగు చేయించానన్నారు. ఏడు గ్రామాల్లో 12 చెరువులకు ఈ కాలువ ద్వారా నీళ్లు అందుతున్నాయన్నారు. పక్కనే వాగులో చెక్‌డ్యాం నిర్మాణంతో బోరుబావులకు ఇబ్బంది లేకుండా పోయిందన్నారు.

అమర జవాన్ ర్యాడ మహేష్ విగ్రహానికి నివాళి

కోమన్ పల్లి గ్రామంలో అమర జవాన్ ర్యాడ మహేశ్ విగ్రహానికి మంత్రి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధాని సహాయ నిధి నుంచి ఈ గ్రామాలలో బీజేపీ ఎంపీ అర్వింద్ ఎందరికి ఎంత డబ్బు ఇప్పించారో చెప్పాలన్నారు. మరోసారి ఆశీర్వదించి బీఆఎస్‌ను గెలిపిస్తే 2వేల పింఛను 5 వేలకు, 10 వేల రైతుబంధు 16 వేలకు పెరుగుతుందన్నారు. 400 రూపాయలకే సిలిండర్ బుడ్డి అందిస్తారన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం, ఎటువంటి పింఛన్ రాని మహిళలకు ప్రతి నెలా రూ. 3వేలు అందిస్తారని చెప్పారు. మరోసారి ఆశీర్వదించి కేసీఆర్‌ను, తనను గెలిపించాలని మంత్రి వేముల కోరారు. ఈ సందర్భంగా యువకులు మంత్రి వేములను గజమాలతో సన్మానించారు. మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు.ప్రచార కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కష్టించి పని చేయండి..విజయం మనదే..

- జడ్పీటీసి బాజిరెడ్డి జగన్ మోహన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కష్టించి పని చేయండి..విజయం మనదే.. అనుమానం వద్దని ధర్పల్లి జడ్పీ టీసి బాజిరెడ్డి జగన్ మోహన్ అన్నారు. పదేళ్లుగా రూరల్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామని, కులమత, వర్గం భేదం లేకుండా అందరి సంక్షేమానికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఎనలేని కృషి చేశారని, రాబోయే రోజుల్లో మరింత కృషి చేసి జిల్లాలోనే రూరల్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి మరింత కృషి చేస్తారని అన్నారు. ప్రతి కష్టించి పని చేసి మెజార్టీ లక్ష కు తగ్గకుండా చుడాలని, ప్రజలకు అయా వర్గాలకు ఇచ్చిన హామీలను పూర్తి చేసే బాధ్యత తమపై ఉందని అన్నారు. మంగళవారం ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి, ఎల్లారెడ్డి పల్లి స్వాగత తోరణాం వద్ద పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అంతకు ముందు


జగన్‌మోహన్ ఆధ్వర్యంలో పలువురు చేరిక

నల్లవెల్లి గ్రామంలో బిఅర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, బీఅర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి దాస్,వైస్ ఎంపీపీ భూసని అంజయ్య, సర్పంచ్ విజయ లక్ష్మి లక్ష్మారెడ్డి నాయకులతో కలిసి ప్రారంభించారు. పలు సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు సంఘాల అధ్వర్యంలో సమావేశలు పెట్టుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నామని, ఎన్నికలు ముగిసిన తర్వాత ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసారని వివరించారు. ఈసారి భారీ మెజార్టీ తో గేలిపించుకుంటే మంత్రి పదవి ఖాయమని, దీంతో రూరల్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా నిలుస్తామని ఇప్పటికే ఏకగ్రీవ తీర్మానం చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారని వివరించారు. ఇతర పార్టీల కు చెందిన వారు వచ్చి పచ్చి అబద్ధాలు చెప్పి తమవైపు తిప్పుకుంటారని, అలాంటి వారి మాటలను నమ్మవద్దని, ఎన్నికలు ముగిసిన తర్వాత హామీ ఇచ్చిన వారు కంటికి కనబడరని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, నరేష్, మోహన్ నాయక్, రాజు నాయక్, బిఅర్ఎస్ రూరల్ ఎస్సీ కన్వీనర్ పాశం కుమర్, సర్పంచులు, సీనియర్ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్,సామాజిక కార్యకర్త పులి సాగర్ పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-బాల్కొండ


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బాల్కొండ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నామని మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్ తెలిపారు. అంబేద్కర్ నగర్ కాలని, వినాయక్ నగర్ కాలనిలో బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రతీ ఇంటికి ప్రతీ గడపకు అందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి వేముల ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎస్సి విభాగం మండల అధ్యక్షుడు ద్యావతి రాజు,ఎస్సి విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల దయాకర్, నాయకులు నల్ల తిరుపతి, మోతె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


మంత్రి ఆధ్వర్యంలో పలువురు చేరిక

బాల్కొండ, మోర్తాడ్, భీంగల్, ఏర్గట్ల మండలాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మంది రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కుల నవీన్, సొసైటీ డైరెక్టర్ అబ్బన్న లక్ష్మణ్, మోహన్, సాయిలు, మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు సాత్ పుతే మనోజ్, అంజు ఏర్గట్ల మండలం తొర్తి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఎం.నవీన్, భూమేష్, సురేష్, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బాల్కొండ మండలం బోదెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నోముల శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు, భీంగల్ మున్సిపాలిటీ బొదిరే గల్లీకి చెందిన కాంగ్రెస్ నాయకులు లింబాద్రి, సురేష్, గంగాధర్, కార్యకర్తలు బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. వీరందరినీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్, మాజీ సొసైటీ చైర్మన్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని గుత్ప సర్పంచ్ గంట చిన్నయ్య, మాక్లూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ కొట్టల లింగ రావు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. వారికి ఆర్మూర్ అభ్యర్థి వినయ్ రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. వీరితో పాటు పలువురు వార్డు సభ్యులు చేరారు. గంట చిన్నయ్య కాంగ్రెస్ పార్టీ మద్దతుతోనే సర్పంచుగా గెలుపొందారు. గ్రామ ఆబివృద్ధి కోసం బిఅర్ఎస్ పార్టీలో చేరిన ఫలితం లేదని మళ్ళీ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని తెలిపారు. కొట్టల లింగ రావు కాంగ్రెస్ హయంలోనే మాక్లూర్ సొసైటీ చైర్మన్‌గా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతోనే ఆయన భార్య కొట్టాల లక్ష్మిని సర్పంచ్‌గా గెలిచి గ్రామ అభివృద్ధి కోసం బీఅర్ఎస్ పార్టీలో చేరిన పలితం లేకపోవడంతో మళ్ళీ స్వంత గుటికే చేరామని అన్నారు. ముందుగా బోధన్‌లో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆర్మూర్ లో వినయ్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.


వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరిన పలువురు

కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ. వెంకటేశ్వర్ రావు, జిల్లా నాయకులు గంగాధర్ గౌడ్, డేగ పోశెట్టి, పీర్ సింగ్, దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన నడిపల్లి తండా యువకులు

నవతెలంగాణ-మోపాల్


చైర్మన్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పలువురు చేరిక

నిజామాబాదు రూరల్ నియోజకవర్గం డిచిపల్లి మండలం నడిపల్లి తాండకు చెందిన 30 యువకులు నుడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో అయన స్వగృహంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్, ఒలింపిక్ చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి మాట్లాడుతూ బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని యువకులకు సూచించారు.

అభివృద్ధిని చూసి గెలిపించండి

- ఆర్మూర్ ఎమ్మెల్యే సతీమణి రజితరెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఇప్పటివరకు చేసిన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి రజిత రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్‌తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పది సంవత్సరాల్లో నియోజకవర్గంలో అసాధ్యం అనుకున్న పనులను సుసాధ్యం చేశారని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యేగా జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దొరల పాలన కావాలా..?
ప్రజల పాలన కావాలా..?


ప్రచారంలో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ



- **నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ**

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ ప్రజలకు దొరల పాలన కావాలా..ప్రజల పాలన కావాలా.. అని నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. నిజామాబాద్ అర్బన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీని ప్రకటించిన అనంతరం నిజామాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా మంగళవారం నగరంలోని వినాయక్ నగర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నుండి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీగా పూలాంగ్ చౌరస్తా, రాజరాజేంద్ర చౌరస్తా, పెద్ద బజార్ రోడ్‌లో నుండి నెహ్రూ పార్క్ వద్దకు చేరుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూపార్క్‌వద్ద ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు దొరల పాలనా కావాలా.... ప్రజల పాలన కావాలా... అంటూ నిజామాబాద్ నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే నేటికీ కనబడుతుందన్నారు. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన తెలంగాణ యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, నిజామాబాద్ నగర ప్రజలకు అలీసాగర్, మంచిప్పలో ఏర్పాటు చేసిన తాగు నీరే నేటికి అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా వాసులకు బ్రాడ్ గేజ్ రైల్వే అందించామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణ యూనివర్సిటీలో వీసీ లేరని, మెడికల్ కళాశాలకు పీజీ తరగతులు తీసుకురాలేదని ఆరోపించారు. ఇక్కడ ఎమ్మెల్సీ కవిత తెలంగాణ ప్రజలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిందిపోయి లిక్కర్ అమ్ముకోవడం చేస్తున్నారని, ప్రజలకు, యువతకు తాగుడికే బానిసలు చేస్తున్నారని, అందరికీ తాగుడు నేర్పిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అప్పటి నైజాం ఆస్తుల కంటే ఇప్పటి కేసీఆర్ కుటుంబం ఆస్తులే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటివరకు అర్బన్ ఎమ్మెల్యేగా ఉన్న బిగాల గణేష్ గుప్త ఆస్తులు కోట్ల రూపాయలకు పడగలెత్తారని, కానీ నగరాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు. నగర ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించలేదని ఆరోపించారు. ఇంకా ఇక్కడ బిజెపి పార్టీ ఎక్కడ ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను ఖచ్చితంగా అమలు చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు రేషన్ సరుకులు తొమ్మిది రకాలను అందించిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఒక బియ్యం మాత్రమే ఇస్తుందని అన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు


బాజీరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో చేరిన పలువురు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కంజర గ్రామానికి చెందిన బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన దాదాపు 30 మంది కార్యకర్తలు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బాజీ రెడ్డి గోవర్ధన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఎన్నికల్లో మీ అందరి సపోర్ట్ వల్ల ఈసారి కచ్చితంగా 50వేల పైబడి మెజార్టీతో గెలుస్తానని అన్నారు. రూరల్ నియోజకవర్గం అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుదామని ఆయన తెలిపారు. ప్రచారంలో సహకరించాలని ప్రజలకు మన మేనిఫెస్టో, పథకాల గురించి గానీ ఇంతకుముందు చేసిన అభివృద్ధి గురించి గానీ గ్రామంలోని ప్రజలకు, పౌరులకు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బిజీ గౌడ్ కంజరు ఉపసర్పంచ్ చిన్నారెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి సతీమణి



నామినేషన్ దాఖలు చేస్తున్న వినయ్‌రెడ్డి సతీమణి

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి సతీమణి అన్యోన్య రెడ్డి మంగళవారం పట్టణంలో నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వారానే సుస్థిర అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో పైనుండి కిందిస్థాయి వరకు నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని ప్రభుత్వ పథకాలను పార్టీ కార్యకర్తలకు అమ్ముకున్నారని ఆరోపించారు.. కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చే బాధ్యత ప్రజలదే అని, నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

ముత్యాల సునీల్‌కుమార్‌ను అఖండ మెజారిటీతో గెలిపిస్తాం

- **కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు**

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూరు మండలంలోని కుకునూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు రామన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం మోర్తాడ్ లోని ప్రజా నిలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా ధరించారు. రామన్ తో పాటు నాయకులు గంగాధం ొను ముత్యాల సునీల్ కుమార్‌కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామన్ మాట్లాడుతూ సొంతగూటికి రావడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలలోకి తీసుకెళ్లి ముత్యాల సునీల్ కుమార్ ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. అనంతరం ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సబ్బండ కులాలను ఆదుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ తోనే సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అందరూ తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సునిల్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిక

మరోసారి జీవన్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-నంది పేట్

మండలంలోని వెల్మల్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజిత రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలతో కూడిన కరపత్రాలను ఉపాధి హామీ కూలీలకు పంపిణీ చేసి వారికి వివరించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యేను గెలిపించాలని వేడుకొన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటువేయలన్నారు. ఎమ్మెల్యేగా గెలవగానే స్వయంగా ప్రతి మూడు నెలలకోసారి మహిళ సంఘాలతో సమావేశం అవుతానని, తద్వారా గ్రామంలో మహిళల సమస్యలన్ని తీర్చుకోవచ్చని అన్నారు. తను మాట ఇస్తే తప్పనని ఎమ్మెల్యే ద్వారా గ్రామంలో సమస్యలన్ని తీరుస్తామన్నారు. సీఎం కేసీఆర్ సర్కారు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఆర్మూర్ ఎమ్మెల్యేగా మరోసారి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఆమె వెంట స్థానిక సర్పంచ్ మచ్చర్ల సాయమ్మ, ఎంపీటీసీ మీనా శంకర్, గొజ్జి మౌనిక దేవేందర్, మాజీ ఎంపీటీసీలు కోట బుజ్జి, గాదరి విజయ, పొలాస గంగామణి తదితరులు ఉన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ఆర్మూర్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన సెటిలర్స్ అసోసియేషన్ మహిళలు మంగళవారం జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

బీఎస్పీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

నవతెలంగాణ-డొంకేశ్వర్

బీసీ అభ్యర్థి అయిన గండికోట రాజన్నకు టికెట్ ఇచ్చిన బిఎస్పి ని బలపరిచి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి అయిన కొమ్మిరి సుధాకర్ కోరారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు బీసీ కులాలకు ఏ పార్టీ టికెట్ ఇవ్వ లేదని విమర్శించారు. అలాంటిది బహుజన సమాజ్ పార్టీ ఆర్ఎస్ ప్రవీణ్ అధ్యక్షతన బీసీలకు చట్టసభల్లో సామాజిక వాటాను కేటాయిస్తూ 60 నుంచి 70 సీట్లను ప్రకటించారని తెలిపారు. వడ్డెర సామాజిక కులానికి చెందిన గండికోట రాజన్నను ఆర్మూర్ నియోజకవర్గం ప్రజల తరఫున స్వాగతిస్తున్నామని అన్నారు. ఆర్మూర్ ప్రాంతంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఓట్లు వేసి బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఉప అధ్యక్షుడు సుంకరి నాగరాజు నందిపేట మండల అధ్యక్షుడు బొర్ర సురేష్ డొంకేశ్వర్ మండలం అధ్యక్షుడు బంటు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పాల్ద మాజీ సొసైటీ వైస్ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాదు రూరల్ మండలం పాల్ద గ్రామానికి చెందిన సొసైటీ మాజీ వైస్ ఛైర్మన్ పెద్దోళ్ల ప్రతాప్‌రెడ్డి నుడా ఛైర్మన్ ఈగ సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రూరల్ ఎంఎల్ఎ బాజిరెడ్డి గోవర్ధన్ స్వగృహంలో గులాబీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రైతుబంధు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలు ప్రవేశ పెట్టి పేద బడుగు బలహీన వర్గాలకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉందని , అందుకే బాజిరెడ్డి గోవర్ధన్ నాయకత్వంలో పనిచేయడానికి పార్టీలో చేరినట్టు తెలిపారు. కార్యక్రమంలో నుడా, ఒలింపిక్ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి, పాల్దా గ్రామ సర్పంచ్ నవీన్, బీసి సెల్ అధ్యక్షులు ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, దేవన్న తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలువురు చేరిక

బీఆర్ఎస్ నాయకులు బెదిరింపులు మానుకోవాలి


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ కుమార్‌కు స్వచ్ఛందంగా మద్దతు తెలిపితే, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని వన్నెల్(బి) కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. మంగళవారం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో పలువురు కార్యకర్తలు మాట్లాడారు. వన్నెల్ (బి) గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొందరు సునీల్ కుమార్‌కు స్వచ్ఛదంగా మద్దత్తు తెలిపినందుకు వారి ఇంటికి వెళ్లి బహిరంగానే బెదిరించారన్నారు. మీకు పెన్షన్లు తీసివేస్తాం.. రేషన్ కట్ చేస్తాం... గవర్నమెంట్ పథకాలు రాకుండా చేస్తాం.. అని బెదిరిస్తున్నారన్నారు. కవిత ఎంపీగా ఓడిపోతేనే పెన్షన్స్, రేషన్లు బంద్ కానప్పుడు... ఇప్పుడు కూడా ఏవి బంద్ కావన్నారు. బీఆర్ఎస్ నాయకులు బెదిరింపులు మానుకోకుంటే , లేకుంటే పరిస్థితిలు వేరేగా ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో గోజుర్ సంతోష్, నాగులపల్లి రాజేశ్వర్ , పర్షపు రఘుపతి, పబ్బ రాజేష్, ఎల్లన్నగారి చిన్న దేవేందర్, కొత్తపల్లి దేవేందర్,గాదెపల్లి రాజేందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజులను తగ్గించాలి

నవతెలంగాణనిజామాబాద్‌సిటీ

ప్రభుత్వ గిరి రాజ్ కళాశాలలో పెంచిన సెమిస్టర్ పరీక్ష ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యూ నగర కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు ఎస్కే. ఆశుర్ మాట్లాడుతూ, జీజీ కళాశాలలో ప్రతి సెమీస్టర్ పరీక్షలకు ఫీజులు పెంచడంతో విద్యార్థులకు ఆర్థిక భారం అవుతుందన్నారు. కళాశాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల నుండి అధిక ఫీజులను వసూలు చేయడం తగదన్నారు. వెంటనే పరీక్ష ఫీజులను తగ్గించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర నాయకులు నగేష్, మంగ, అర్చన, నజీర్, సంతోష్, వినయ,రేహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘటన

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవునిపల్లి గ్రామానికి చెందిన మీసాల నితీన్ (20) అనే యువకుడు కొత్త బస్టాండ్ ఏరియాలో గల మైసమ్మ గుడి వద్ద గల ఓ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో స్కూటీపై వెళ్తుండగా కొత్త బస్టాండ్ దగ్గరలో గల చర్చి సమీపంలో పోలీసులు వేసిన భారీకేడుకు ఎక్సలేటర్ క్లచ్ తగిలి పక్కనుంచి వెళ్తున్న టిప్పర్ వెనుక టైర్ల కింద పడిపోవడంతో టిప్పర్ వెనకపయ్య తలభాగం మీద నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-రెంజల్

ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై కందకుర్తి గోదావరిలో దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెంజల్ ఎస్ఐ ఉదయ్ కుమార్ కథనం ప్రకారం.. ఖానాపూర్ గ్రామానికి చెందిన మడుపతి శివకుమార్ (23) నిజామాబాద్ పట్టణంలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో సేల్స్‌మేన్‌గా పనిచేస్తున్నాడు. స్నేహితుల వద్ద అప్పుచేశాడు. అవి తీర్చలేక మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి మడపతి రాచప్పా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సామాజిక తనిఖీపై సమావేశం

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో గల రైతు వేదికలో మంగళవారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామజిక తనిఖీలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి చందర్ నాయక్ డిఆర్డిఓ పిడి, నారాయణ విజిలెన్స్ అధికారి, లింగం నాయక్ ఎంపీడీవో, ఏపీవో సునీత ,సాగర్ మండల కేంద్రంలోని 21 గ్రామపంచాయతీలో గాను క్షుణ్ణంగా ఆడిట్ నిర్వహించారు. గ్రామ సెక్రెటరీలకు ఆడిట్ కి సంబంధించిన కొన్ని వివరాలను అడిగారు.

హలో.. మా పార్టీకే ఓటు వేయండి

ఓటర్లకు టెలీకాలర్స్ ఫోన్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

హలో... నమస్తే సార్, మేడం మీరు మా... పార్టీకే ఓటేయండి. మా పార్టీకి ఓటేసి గెలిపించండి, మా పార్టీ మ్యానిఫెస్టో చాలా బాగుంది.. మేము మాట ఇస్తే తప్పమని ఓటరు మహాశయులకు టెలికాలర్లు ఫోన్లు చేసి మాట్లాడుతున్నారు. ఎన్నికల నియమావళి ముందు టెలికాలర్లు ఫోన్ చేసి మీరు ఏ పార్టీకి వేస్తారు, మీరు ఏ పార్టీ నాయకుడు ఏ విధంగా ఉన్నాడు..? ఏ పార్టీ నాయకుడికి మీరు ఓటు వేస్తారని, టెలికాలర్లు ఫోన్‌లో సర్వేలు చేశారు. ఇప్పుడు ఎన్నికలు పర్వం దగ్గర పడుతుండటంతో మా పార్టీ నాయకుడికే ఓటు వేసి గెలిపించండి అంటూ కొత్త పంథా ఎంచుకొని ఓటర్లకు



టెలికాలర్లు ఫోన్లు చేస్తున్నారు. టెలి కాలర్స్ ఫోన్ చేసి సార్, మేడం మా పార్టీ గతంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించింది, ఇప్పుడు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుంది, మరోసారి మా ప్రభుత్వానికి ఓటు హక్కును వినియోగించుకుని గెలిపించడని కోరుతూ మా మ్యానిఫెస్టో చాలా బాగుందని టెలికాలర్లు వివరిస్తున్నారు. మరో పార్టీ వారు ఫోన్ చేసి మా ప్రభుత్వం పది సంవత్సరాల నుండి పాలనలో లేదు, మీరు మాకు ఓటు వేసి గెలిపించి, సంక్షేమ పథకాలను పొందుతూ, లబ్ధిని చేకూరుస్తూ, నిరుద్యోగులకు, రైతులకు సహకారంగా ఉంటూ, గత ప్రభుత్వాలు చేసిన తప్పులకు శిక్షకు అర్హులను చేస్తామంటూ, మాకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఓటు హక్కును ఓటర్లు ఏవిధంగా వినియోగించుకోనానున్నారో.... టెలికాలర్ల ద్వారాతో ఎన్ని ఓట్లు రాబట్టేరో చూడాలి మరి.

నిజామాబాద్‌లో13 నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మంగళవారం 13 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఆర్మూర్ సెగ్మెంట్ నుండి ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా చెరుకు ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పి.వినయ్ కుమార్ రెడ్డి నామినేషన్లను సమర్పించారు. బోధన్ సెగ్మెంట్ నుండి సయ్యద్ అస్గర్ (స్వతంత్ర), జునైద్ అహ్మద్ ఖలీల్ (స్వతంత్ర) నామినేషన్ వేయగా, బాన్సువాడ సెగ్మెంట్ నుండి బీఎస్పీ అభ్యర్థిగా నీరడి ఈశ్వర్, బీఆర్ఎస్ అభ్యర్థిగా పరిగే శ్రీనివాస్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి రాగి అనిల్ (స్వతంత్ర), ఫజల్ కరీం (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ), రాపెల్లి శ్రీనివాస్ (స్వతంత్ర) నామినేషన్లను దాఖలు చేశారు. నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ నుండి పి.తిరుపతి రెడ్డి (స్వతంత్ర), బాజిరెడ్డి జగన్మోహన్ (స్వతంత్ర), కె.సుభాష్ (ధర్మసమాజ్ పార్టీ), ఆర్.ప్రశాంత్ (ధర్మసమాజ్ పార్టీ) అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించారు. బాల్కొండ నియోజకవర్గం నుండి ఈ రోజున ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు. కాగా, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయిన నాటి నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 37 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆర్మూర్ సెగ్మెంట్ నుండి నేటి వరకు 6 నామినేషన్లు దాఖలు కాగా, బోధన్ సెగ్మెంట్‌లో-6, బాన్సువాడలో-6, నిజామాబాద్ అర్బన్‌లో-10, నిజామాబాద్ రూరల్‌లో-6, బాల్కొండ నియోజకవర్గంలో -3 నామినేషన్లు దాఖలయ్యాయి.

రాంపూర్‌లో ఘనంగా బోనాల ఊరేగింపు

- హాజరైన మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని రాంపూర్ (డి) గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ పాల్గొని బోనాలు సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు


బోనాల ఊరేగింపులో పాల్గొన్న వీజీ గౌడ్

దశగౌడ్, నాయకులు రమేష్ గౌడ్, రామాగౌడ్, స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేష్ గౌడ్, మహిళలు, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపు వేగవంతం చేశాం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండలం లోని రాంపూర్ (డి) సహకార సొసైటీ పరిదిలోని ఏడు గ్రామాలలో సోసైటి అధ్వర్యంలో నెలకొల్పిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో సీరియల్‌గా ధాన్యం తరలింపు వేగవంతం చేశామని సహకార సొసైటీ సిఈఓ నాగరాజ్ అన్నారు. మంగళవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలో వరి కోనుగోలు కేంద్రంను సందర్శించి వివరాలను కేంద్ర ఇంచార్జీ బస ప్రభును అడిగి తెలుసుకున్నారు. ఏడు గ్రామాలకు గాను 16 వేల కింటాళ్ల వరి ధాన్యాన్ని తరలించామని తెలిపారు. ధాన్యం తీసుకుని వచ్చిన వెంటనే మ్యాచర్, సీరియల్ వారిగా కాంటా చేస్తూ ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్న మన్నారు. రైతులు సీరియల్ వచ్చేవరకు మ్యాచర్ సరిచూసుకొని సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇక్కడ లారీలు, సంచుల కొరత లేదని అన్నారు. లారీలు కూడా సమయానుసారం ధాన్యాన్ని తరలిస్తున్నా యన్నారు.

ఎమ్మెల్యే షకీల్ రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై

ఇప్పుడైనా అధికారులు స్పందించాలి

- కాంగ్రెస్ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే షకీల్‌కు సంబంధించిన రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై ఇప్పటికైనా అధికారులు స్పందించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ నిజామాబాద్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవ వేణు తోపాటు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గంలోని రైస్ మిల్లుల్లో జరిగిన అవినీతిపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత అండతో బీర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిపై పోరాటం చేస్తున్నామని అన్నారు. రైస్ మిల్లులో జరిగిన అవినీతి గురించి గతంలో కలెక్టర్ ఛాంబర్‌ను ముట్టడించామని తెలిపారు. జిల్లాలో ఏడు రైస్ మిల్లులకు ప్రభుత్వం 400 కోట్ల రూపాయల ధాన్యాన్ని కేటాయించిందని, ఆ ధాన్యం రికవరీ కాకపోతే రైస్ మిల్లుల పైన 9 కోట్ల జరిమానా విధించిందని తమకున్న సమాచారమని చెప్పారు. రైస్ మిల్లులకు ప్రభుత్వం ఎంత ధాన్యం కేటాయించింది.. ఎంత రికవరీ చేసింది.. రికవరీ కాకపోతే ఎంత జరిమానా వసూలు చేసిందో సమాచారం ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగామని, అలాగే ఎలక్షన్ కమిషన్కు కూడా ఫిర్యాదు చేశామని ఆయన అన్నారు. ఈ రైస్ మిల్లులో దాదాపు 150 కోట్ల అవినీతి జరిగిందని తమ అంచనా అని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ రైస్ మిల్లులో ఉన్న ధాన్యాన్ని ఇంకో రైస్ మిల్లుకు ట్రాన్స్‌ఫర్ చేశామని బూటకపు మాటలు చెప్తున్నారని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని ఏ ఏ రైస్ మిల్లులకు ఎంత ట్రాన్ఫర్ చేశారో సమాచారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒకరు భూకబ్జాలు మరొకరు ఇసుక దందా.. మైనింగ్ దందా.. రైస్ మిల్లుల దందాతో ప్రజా సొమ్మును సొంత ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. కనీసం ఇప్పుడైనా రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ ఎన్నికల కమిషన్ చేతిలో ఉన్నందున ఈ రైస్ మిల్లులలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి సొమ్మును దుర్వినియోగం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని, అప్పుడు రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై విచారణ చేపడతామని అన్నారు. ఈ అవినీతి కుంభకోణంలో ఎంత పెద్ద ప్రజాప్రతినిధైనా ఎలాంటి అధికారి ఉన్న వారిని కచ్చితంగా శిక్షిస్తామని తెలిపారు. టి పి సి సి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ మాట్లాడుతూ.. రైస్ మిల్లులో జరిగిన అవినీతిలో బోధన్ ఎమ్మెల్యే షకీల్ ప్రత్యక్ష ప్రమేయం ఉన్నందున ఆధారాలతో సహా బోధన్ ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమర్తి గోపి, సాయిలు, కైసర్,న రేంద్ర సింగ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజితా ఎల్లయ్య యాదవ్

నవతెలంగాణ-ఎడపల్లి

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమీర్ గెలుపు కోసం మండల కేంద్రంలో మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గడపగడపకు మంగళవారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని వర్గాలను కలుపుకొని ప్రతి వర్గానికి న్యాయం చేశారని ఆమె స్పష్టం చేశారు. షకీల్ అమీర్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించుకుందామని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎడపల్లి ఎంపీటీసీలు నాయుడు ప్రవంతి పోతన్న, మనీషారెడ్డి గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు పెరిక మణెమ్మ, మహిళ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత

108లో ప్రసవం

- తల్లీ బిడ్డ సురక్షితం


108లో బాలుడికి జన్మనిచ్చిన భార్గవి

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రానికి చెందిన పత్తి భార్గవికి పురిటి నొప్పులు రావడంతో సహాయం కొరకు 108కి కాల్ చేశారు. అక్కడికి వెళ్లిన 108 సిబ్బంది భార్గవికి పురుటి నొప్పులు ఎక్కువవడంతో గాంధారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యలో నార్మల్ డెలివరీ అయ్యింది. ఆమెకు బాబు జన్మించగా.. తల్లీబిడ్డను గాంధారి ఆస్పత్రికి తరలించారు. భార్గవి బంధువులు 108 సిబ్బంది సురేష్, నరేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్

నవతెలంగాణ-బోధన్

బోధన్ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌లో భాగంగా మంగళవారం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వారిలో సయ్యద్ అస్గర్, జునైద్ ఆహ్మద్ ఖలీల్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజాగౌడ్ నామినేషన్లు స్వీకరించారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని కరకవాడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూర్పు రాజు ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంగని బాబా, నాగరాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

- వారంటి లేని గ్యారంటీ పథకాలకు నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు చేరేలా కృషి చేస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించాలని, వారంటీ లేని గ్యారెంటీ పథకాలకు ప్రజలు నమ్మి మోసపోవద్దని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, నసురుల్లాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని నాచుపల్లి, కంశెట్‌పల్లి గ్రామాల్లో గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేశారు. బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇటీవల విద్యార్థులకు ప్రవేశపెట్టిన అల్పాహారం, తెల్లకార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి బీమా సౌకర్యం, సన్న బియ్యం, ఆసరా పెన్షన్ పెంపు, రైతు బంధు పెంపుతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్‌ను బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మరోసారి కారుగుర్తుకు ఓటువేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్య విఠల్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ మజీద్, సొసైటీ అధ్యక్షుడు సుదీర్ బాబు, మాజీ ఎంపిటిసి శంకర్, సర్పంచ్ విజయ సాయిలు, సర్పంచులు శ్యామల శ్రీనివాస్, ఆంకోల్ రాము, మాజీ సర్పంచ్ ఖాజ వెంకటేశ్వర్‌రావు తదితరుల పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

దృష్టిలోపంతో పిల్లలు బాధపడొద్దు

- లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కళ్ళ అద్దాలు పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

దృష్టిలోపంతో పిల్లలు బాధపడొద్దని లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పిట్లం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దృష్టిలోపంతో చదవడానికి ఇబ్బంది పడుతన్న 20 మంది బాలికలను పరీక్షించి కండ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు కిషన్, కార్యదర్శి యూసుఫ్ సభ్యులు వేణుగోపాల్, బెజగం చంద్రశేఖర్, వైద్యులు శివకుమార్, మమత, ప్రిన్సిపాల్ నళిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కండ్లద్దాలు అందజేసిన లయన్స్ సభ్యులు

సీఎంను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి అభ్యర్థి సీఎం కేసీఆర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో మంగళ వారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రావు, జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, భారీ మెజారిటీతో సీఎంను గెలిపించుకోవాలని ప్రజలను, ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శారద నాగరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్, సర్పంచ్ అంజలి, నాయకులు నల్లపు శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-బోధన్

ఈ నెల 11న హైదరాబాద్ నగరంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాదిగ, మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం సాలూర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ మండల కన్వీనర్ బూరె శంకర్ మాట్లాడుతూ.. శీతాకాల పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ చేయాలని ఈ నెల 11న పరేడ్ గ్రౌండ్లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో విశ్వరూప మహాసభ నిర్వహించనునట్టు తెలిపారు. ఈ మహాసభకు ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వివరించారు. మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చంటి, సుభాష్, అశోక్, రాజు, రవి పాల్గొన్నారు.


సాలూరలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

జవహర్‌లాల్ నవోదయ పాఠశాలలో ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని నవోదయ పాఠశాలలో 9వ తరగతి, 11వ తరగతిలో వచ్చే అకాడమిక్ ఇయర్‌కి ప్రవేశ పరీక్షల కోసం అక్టోబర్ 31వరకు గడువు ఉండగా.. ఆ గడువును నవంబర్ 15 వరకు పెంచుతున్నట్టు ప్రిన్సిపాల్ సత్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ ప్రవేట్ గుర్తింపు పొందిన పాఠశాల విద్యార్థులు అర్హులని ఆమె పేర్కొన్నారు. చివరి తేదీలోపు ష్ట్రజూం://ఱఖజశీ-ఋఋ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచులు, పాలకవర్గం సభ్యులు

నవతెలంగా-లింగంపేట్ (నాగిరెడ్డిపేట్)

నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం, మాల్తుమ్మెద గ్రామాల గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు 800 మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ రావు సమక్షంలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారికి మదన్మోహన్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌పై అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. అలాగే పోచారం, మాల్తుమ్మెద గ్రామాల పరిధిలో గల 38, 39, 260, 834, 835 సర్వే నెంబర్లో అసైన్మెంట్ భూములు పట్టాలు ఇవ్వలేనందున చేరినట్టు తెలిపారు. గ్రామస్తులందరం చర్చించుకుని కాంగ్రెస్ పార్టీ అంటే అభిమానంతో గ్రామస్తుల నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరామని వివరించారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజిత వాసురెడ్డి, ప్రతిభ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, నాయకులు రామచంద్రారెడ్డి, బోయిని విట్టల్, నరసింహారెడ్డి, విట్టల్ రెడ్డి, శ్రీధర్‌గౌడ్, మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మదన్ మోహన్ ఆధ్వర్యంలో పలువురు చేరిక

క్యాన్సర్ నియంత్రణపై అవగాహన

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలో గర్భిణులకు మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా అందరికి గర్భిణులకు మునగ ఆకు ప్రాముఖ్యత, దానివలన లాభాలు తెలియజేశారు. అనంతరం జాతీయ కాన్సర్ వ్యాధిపైన ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ అవగాహన కలిగించారు. వేడి వేడి పదార్థాలు ప్లాస్టిక్ కవర్‌లలో తీసుకు వెళ్లవద్దని తెలిపారు. పొగాకు వాడకం తగ్గించాలని, గుట్కా, తాంబాకు వాడకం, ఇటువంటి అలవాటు ఉన్నవారు తక్షణమే నిలిపివేయాలని, తమ కుటుంబ సభ్యులకు తెలియచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది జ్యోతి, సాయికుమారి, ఆరోగ్య కార్యకర్తలు ప్రమీల, రోజా, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారి గోవర్ధన్

పేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రముఖ వ్యాపారవేత్త సుభాష్‌రెడ్డి స్వగ్రామం జనగామలో ఒకరికి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి రాగా వారికి మంగళవారం ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. కామారెడ్డి జిల్లా జనగామ గ్రామానికి చెందిన పాత సిద్దయ్య అనారోగ్యనికి గురై వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఎస్ఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించగా ఫౌండేషన్ సభ్యులు స్పందించి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత తిమ్మయ్య సుభాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే వారి కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిబిపేట మండల వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సైదుగారి అశోక్ గౌడ్, ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ

పంట కోత ప్రయోగం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామ శివారులో వ్యవసాయ విస్తీర్ణ అధికారి అజయ్, ఎంపీఎస్ఓ శ్రీనివాస్ పంటకోత ప్రయోగాన్ని చేపట్టారు. రైతుల వరి ధాన్యంలో 5/5, మీటర్ల పొడవు వెడల్పులను కొలిచి వచ్చిన ధాన్యాన్ని ఈ ప్రయోగం ద్వారా అంచనా వేయవచ్చునని వారు పేర్కొన్నారు. ఈ ప్రయోగాన్ని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్టు వారు పేర్కొన్నారు.



కరెంట్ సరఫరాలో సమస్యలు

• పరిష్కరించాలని రైతుల ధర్నా

నవతెలంగాణ-జుక్కల్

కరెంట్ సరఫరాలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని బస్వాపూర్ రోడ్డు వద్ద ఉన్న 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు పలు గ్రామాల రైతులు మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా బస్వాపూర్, ఖండేబల్లూర్ గ్రామ రైతులు ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ నిత్యం రెండుమూడు గంటలు మాత్రమే వ్యవసాయానికి విద్యుత్ ఇస్తున్నారని, రబీ పంటకు భూమిలో తేమలేకపోవడంతో నీటి సౌకర్యం ఉన్న రైతులు బోరు ద్వారా నీటిని పారించుకుంటున్నారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని అన్నారు. 24 గంటల కరెంటు నిరంతరంగా వచ్చేదని, ప్రస్తుతం ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రెండు గ్రామాల రైతులు సుమారుగా రెండు గంటలు సబ్ స్టేషన్ ముందు బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వచ్చి రైతులకు సముదాయించడంతో నిరసన విరమించారు. విద్యుత్ అధికారులు ఉన్నతాధికారులతో సంప్రదించి రైతులకు విద్యుత్ సమస్యలు రాకుండా చూస్తామని అధికారులు హామీనిచ్చారు.



ధర్నా చేస్తున్న రైతులు

ప్రతి ఇంటికి కేసీఆర్ సంక్షేమ పథకం

• జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నవతెలంగాణ-నిజాంసాగర్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తమను మళ్లీ గెలిపిస్తాయని జుక్కల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి హనుమంత్ షిండే అన్నారు. మొదటి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా అచ్చంపేట, ఆరేడు, బ్రాహ్మణపల్లి, వెలగనూరు, నర్సింగ్‌రావుపల్లి, మంగళూరు గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామ ప్రజలు భారీగా చేరుకొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంత్ షిండేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు ఎన్నో మారినా కనీసం ప్రజల కనీస అవసరాలు తీర్చలేకపోయారని, రైతులకు పంట సాగు కోసం కరెంటు కూడా ఇవ్వలేరని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గత తొమ్మిది సంవత్సరాల్లో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, మళ్లీ ప్రజల కోసం ఎన్నో పథకాలను కొత్త మేనిఫెస్టోలో తెలంగాణ ప్రజల కోసం శ్రీకారం చుట్టారని అన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

ముఖ్యంగా మహిళల కోసం సౌభాగ్యలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళలకు నెలకు రూ.3000 చొప్పున ఆర్థికసాయం అందించనున్నామని, అంతేకాకుండా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత సన్నబియ్యం అందిస్తామని చెప్పారు. దీంతోపాటు ఆరోగ్యశ్రీని 15 లక్షల వరకు పెంచుతున్నామని ఆయన అన్నారు. అలాగే ఇంట్లో ఎవరైనా అకాల మరణం చెందితే వారికి ప్రభుత్వమే కేసీఆర్ బీమా పథకాన్ని ఏర్పాటు చేశామని ఆ కుటుంబానికి అండగా ఉండడానికి 5 లక్షలు అందిస్తున్నామని వివరించారు. రైతుల కోసం 24 గంటల ఉచిత నిరంతర విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. అలాగే గృహ లక్ష్మి పథ కం కింద ప్రతి ఒక్కరికి ఇల్లు మం జూరు చేస్తామని స్థలం లేని వారు ఎవరైనా ఉంటే వారి కి స్థలం కేటాయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దఫెదర్ రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, రమేష్, సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌వో

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని డీఎంఅండ్‌హెచ్‌వో లక్ష్మణ్‌సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రికార్డులను, న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ, గర్భిణీ స్త్రీల వివరాలు పరిశీలించి, ల్యాబ్ రికార్డులను తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స ఏ విధంగా అందుతుందో మాట్లాడారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు చికిత్స అందజేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి యేమిమా, హెచ్‌ఈవో వెంకటరమణ, ల్యాబ్ టెక్నిషియన్ లతీఫ్, వైద్య సిబ్బంది, తదితరులున్నారు.



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో

వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత

నవతెలంగాణ-కామారెడ్డి(భిక్కనూర్)

భిక్క నూర్ మండలంలోని 44వ జాతీయ రహదారిపై స్థానిక టోల్ ప్లాజా వద్ద అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు వాహనాలలో ఎలాంటి పత్రాలు లేకుండా రూ.1,03,000 లభించగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగా వాహనదారులు నగదును తరలిస్తున్న సమయంలో నగదుకు సంబంధించిన పత్రాలు ఉంచుకోవాలని సూచించారు.



తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

బీఎస్పీతోనే బోధన్ సంపూర్ణ అభివృద్ధి

• బీఎస్పీలో చేరిన అమర్‌నాథ్ బాబు

నవతెలంగాణ-బోధన్

వ్యవస్థలో మార్పు రావాలన్నా.. వ్యవస్థ సంస్కరణ జరగాలన్నా.. అది బీఎస్పీతోనే సాధ్యమని బోధన్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్ నాథ్ బాబు అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో గల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను అక్రమాలు, అవినీతి లేని రాజకీయాలను ప్రోత్సహించడానికి బోధధ్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని అన్నారు. ఎంతోమంది ఎమ్మెల్యేలు మారినా బోధన్ ప్రగతి మాత్రం సాధించలేదని అన్నారు. నేటి వరకు బోధన్ నియోజకవర్గానికి ఒక బీసీ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరని, బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 70 మంది బీసీలకు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి నిలబెట్టిన ఘనత ఆయనకే



సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్ బాబు

దక్కిందని అన్నారు. తాను ప్రజాసేవ చేయడానికి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. గతంలోని తాను ఇందూరు ఫౌండేషన్ స్థాపించి సామాజిక కార్యకర్తగా కర్షక, కార్మికుల పక్షాన ఉద్యమించినట్లు తెలిపారు. నేటి రాజకీయాలు కార్పొరేట్ రాజకీయాలుగా తయారయ్యాయని అన్నారు. బోధన్‌కు చెందిన మాజీ మంత్రి భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా చేసిన ఆయన వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను శాసనసభ్యులుగా ఉన్నా లేకున్నా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నేటి పాలకులకు ప్రజల కష్టాలు పట్టడం లేదని పనికిరాని హామీలతో మోసం చేస్తున్నారన్నారు. పర్యాటక శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి బోధన్‌లో ఉన్న కొన్ని ప్రాంతాలను పర్యటక కేంద్రాలుగా మార్చే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. నేడు అవినీతి రాజకీయాలపైనే తన పోరాటమని కావున ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. సమావేశంలో జిల్లా ఇంచార్జ్ గైని గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిట్ల శ్రీనివాస్, బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ సింగడి పాండు, మండల అధ్యక్షులు గంగాధర్, ఉపాధ్యక్షులు సాయిలు, పట్టణాధ్యక్షుడు సుభాష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వీడిన సీనియర్ నాయకులు

నవతెలంగాణ-బిచ్కుంద

బీఆర్ఎస్ పార్టీలో తమకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని కొందరు సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఇప్పటికే జుక్కల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంత్ షిండే తన ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. కాగా సోమవారం రాత్రి కాంగ్రెస్ అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావు పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో జుక్కల్ నియోజకవర్గంలో రాజకీయాలు ఒకేసారిగా మారిపోయాయి. బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన బంజారా



కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

సంఘం మండల అధ్యక్షులు నౌషానాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు పాషా సెట్ సైతం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వీరితోపాటు నలుగురు వార్డు సభ్యులు, పలువురు బిఆర్ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నిస్వార్థంగా పనిచేసిన తమకు పట్టించుకోకుండా ద్వితీయ శ్రేణి నాయకుల పనితనం వ్యవహారశైలి నచ్చక బీఆర్ఎస్ పార్టీలో ఉండలేక విసిగిపోయామన్నారు. అందుకే తాము పార్టీని వీడుతున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమల్ కిషోర్, గోపాల్‌రెడ్డి, దేవర్ శెట్టి అశోక్ సెట్, పుల్లేన్ విట్టల్ మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలున్నారు.

కార్యదర్శులకు మెమోలు జారీ

నవతెలంగాణ-కామారెడ్డి(భిక్కనూర్)

భిక్క నూర్ మండలంలోని అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి, కాచాపూర్, అయ్యవారిపల్లి గ్రామపంచాయతీల కార్యదర్శులకు మెమోలు జారీ చేసినట్టు ఎంపీఓ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం గ్రామపంచాయతీ లను సందర్శించి పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు విధులకు ఆలస్యంగా రావడం, పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం ఇతర కారణాల కారణంగా మెమోలు జారీ చేసినట్టు తెలిపారు. విధులు సక్రమంగా నిర్వహించని కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య పనులు పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు ఆదేశించారు.



పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు